ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా వైద్యాధికారి లలితాదేవి, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు

'ఆరోగ్యశ్రీ'ని సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

విద్యానగర్, డిసెంబర్ 9: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన దవాఖానలో ఆరోగ్యశ్రీ పథకాన్ని శనివారం కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులతో కలిసి ప్రారంభించారు. ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించిన పోస్టర్‌ను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీసీఎస్ ఏసీపీ మాధవి, జిల్లా వైద్యాధికారి లలితాదేవి, డీడబ్ల్యూవో సరస్వతి, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ కృష్ణప్రసాద్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేదికపై అల్ఫోర్ విద్యా సంస్థల అధినేత నరేందర్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు

అల్ఫోర్స్‌లో ఆకట్టుకున్న పేరెంట్స్ కీ మస్త్

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 9: నగరంలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలలో శనివారం పేరెంట్స్ కీ మస్త్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, తల్లిదండ్రులు పిల్లలకు మంచి గుణాలతో పాటు ఉత్తమంగా ఎదిగే లక్షణాలను తెలియపర్చాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. తల్లిదండ్రులు పిల్లల ఎదుగుదల, ఉత్తమంగా తీర్చిదిద్దడానికి నిరంతరం శ్రమిస్తారన్నారు. పిల్లలు వారి తల్లిదండ్రులు నిర్దేశించిన మాటలు, బాటను అనుసరించాలని సూచించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీఆర్టీఎఫ్ జిల్లా కార్యవర్గం

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 9: నగరంలో టీఆర్‌టీఎఫ్ జిల్లా శాఖ ఎన్నికలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఖాజా మంజూర్ అలీ, ప్రధాన కార్యదర్శిగా చింతపల్లి అశోక్ రావు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా రమణా రావు, గంగాధర్, ముజఫర్ ఉల్లాఖాన్, ఉపాధ్యక్షులుగా నర్సింహారెడ్డి, ఎండీ సలీం, భూమయ్య, హఫీజ్ ఉద్దీన్, జ్యోతి, కే జ్యోతి, కార్యదర్శులుగా భాను ప్రకాశ్, లక్ష్మీపతి, లింగారెడ్డి, ఓపీ రఘురాం, ఎంఎం మొయిజ్, మంజూర్ హుస్సేన్, రఘురాం, కమలాకర్, మైనార్టీ సెల్ కన్వీనర్‌గా షేక్ హబీబ్, రహమాన్, స్టేట్ కౌన్సిలర్లుగా నందికొండ విద్యాసాగర్, కటకం రమేశ్, సర్వర్, హబీబ్ రహమాన్, దయాకర్, ఎండీ సలీం, మల్లయ్య, ఖదీర్ అహ్మద్, రామారావు, కూర రమేశ్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రావు, కటకం రవి వ్యవహరించారు.

ఖాజా మంజూర్ అలీ

అశోక్ రావు

ఆర్యవైశ్య సంఘం పట్టణ మహిళా అధ్యక్షురాలిగా భాగ్యలక్ష్మి

భాగ్యలక్ష్మికి నియామక పత్రం అందజేస్తున్న పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు

తెలంగాణచౌక్, డిసెంబర్ 9: పట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలిగా రావికంటి భాగ్యలక్ష్మిని నియమించినట్లు సంఘం అధ్యక్షుడు నగునూరి రాజేందర్ తెలిపారు. ఈమేరకు నగరంలోని సంఘం కార్యాలయంలో సంఘం నాయకుల సమక్షంలో శనివారం నియామక పత్రం అందజేశారు. కాగా, తన నియామకానికి సహకరించిన ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కన్న కృష్ణ, జిల్లా మాజీ అధ్యక్షుడు మల్లికార్జున్, వాసవి సేవాదళ్ అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు రావికంటి కృష్ణకిశోర్‌కు భాగ్యలక్ష్మి ధన్యవాదాలు తెలిపారు.

ఆత్మహత్యకు యత్నించిన మహిళను కాపాడిన ఫైర్ సిబ్బంది

రాంనగర్, డిసెంబర్ 9: కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామ పంచాయతీ పరిధిలోని కృష్ణానగర్‌కు చెందిన దామల ప్రత్యూష శనివారం ఇంటి ముందు ఉన్న చేద బావిలో దూకింది. కుటుంబ సభ్యులు వెంటనే గమనించి డయల్ 100కు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది అప్రమత్తమై తాడు సహాయంతో లోపలికి దిగి మహిళను రక్షించి పైకి తీసుకువచ్చారు. అనంతరం కౌన్సెలింగ్ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించి పోలీసులకు సమాచారం అందించారు.

భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వెటర్ల పంపిణీ

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 9: చలి తీవ్రత దృష్ట్యా కరీంనగర్‌లోని రెడ్డి ఫంక్షన్ హాల్ సమీపంలో గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలకు భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వెటర్లు పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షుడు అక్కినపల్లి నాగరాజు మాట్లాడుతూ, తుఫాను ప్రభావంతో చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున పేద పిల్లల కోసం స్వెటర్లు అందజేసినట్ల చెప్పారు. ఈ కార్యక్రమంలో మల్యాల వేణుగోపాల్, సిరిపురం మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధర చెల్లించాలి

కలెక్టరేట్, డిసెంబర్ 9: శాసనసభ ఎన్నికలకు ముందు ధాన్యం మద్దతు ధరపై పలు హామీలిచ్చిన కేంద్ర ప్రభుత్వం తాజాగా నోరు విప్పకపోవడం వెనుక ఆంతర్యమేంటని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి ప్రశ్నించారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం వైఖరిని ఎండగట్టారు. పత్తికి క్వింటాల్‌కు రూ.10 వేల మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐఎఫ్‌బీ నాయకులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన నాయకులు

గంగాధర, డిసెంబర్ 9: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు శనివారం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేయగా, నాయకులు శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ కొండగట్టు దేవస్థానం బోర్డు డైరెక్టర్లు పుల్కం నర్సయ్య, బండపెల్లి యాదగిరి, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ పుల్కం గంగన్న, సింగిల్ విండో డైరెక్టర్ బెజ్జంకి కళ్యాణ్, నాయకులు తదితరులున్నారు.

మొక్కు తీర్చుకున్న బద్దిపల్లి గ్రామస్తులు

మొక్కులు చెల్లించిన అనంతరం ఆలయ ఆవరణలో బద్దిపల్లి గ్రామస్తులు

కొత్తపల్లి, డిసెంబర్ 9: కరీంనగర్ ఎమ్మెల్యేగా గంగుల కమలాకర్ విజయం సాధించడంతో ఆయన అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు మొక్కులు తీర్చుకున్నారు. మండలంలోని బద్దిపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, యువకులు గంగుల కమలాకర్ నాలుగోసారి విజయం సాధించాలని స్థానిక అలివేలు మంగ లక్ష్మీసహిత వేంకటేశ్వర స్వామికి మొక్కుకున్నారు. కాగా, ఆయన గెలువగా శనివారం ఆలయానికి వెళ్లి మొక్కు తీర్చుకున్నారు. అలాగే, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు త్వరగా కోలుకోవాలని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాచమల్ల మనోజ్, బీఆర్ఎస్ నాయకులు తాండ్ర శ్రీనివాస్, పోలుదాసరి భూమయ్య, పోర్తి మల్లారెడ్డి, కూన నాగరాజు, రాచమల్ల శ్రీధర్, రాచమల్ల సతీశ్, అశోక్, రాజిరెడ్డి, మిట్ట లక్ష్మయ్య, దుర్గం తిరుపతి, కంకణాల రమేశ్, పోలుదాసరి చందు, తాండ్ర నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

పడి వెలిగిస్తున్న గురుస్వాములు, డింగిరి సత్యనారాయణా చార్యులు

చొప్పదండి (రామడుగు) 9: రామడుగు మండలం గోపాల్‌రావుపేట గ్రామంలో డింగిరి సత్యనారాయణ చార్యులు 18వ సారి అయ్యప్ప మాల ధరించగా స్థానిక వేంకటేశ్వర స్వామి ఆలయ కల్యాణ మండపంలో శనివారం కరీంనగర్‌కు చెందిన తోట శ్రీనివాస్ గురుస్వామి, రామడుగుకు చెందిన బద్రి సూర్యనారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. మహా పడిపూజ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు, మహిళలు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, తదితరులు

పోస్టర్ ఆవిష్కరణ

హౌసింగ్ బోర్డ్ కాలనీ, డిసెంబర్ 9: హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అవినీతి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 'అవినీతిని నిర్మూలిద్దాం-దేశాన్ని అభివృద్ధి చేద్దాం' నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్‌ను జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, సంస్థ వ్యవస్థాపకుడు ధనపురి సాగర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోగురి శ్రీధర్ రెడ్డి, మునిగోపాల్, జే రమణ, కే వేణుగోపాల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

హౌసింగ్ బోర్డ్ కాలనీ, డిసెంబర్ 9: నగరంలోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల అధ్యాపకుడు ధనపురి సాగర్ అంతర్జాతీయ అవినీతి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు 'అవినీతి నిర్మూలనలో విద్యార్థుల పాత్ర'పై ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్ తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు ఎస్ అఖిల, మేరీ అనూహ్య, డీ వాసవి, జే యశస్వి, కుశల్ గుప్తాను కళాశాల కరస్పాండెంట్ ఆగం రావు, శ్రావణ్‌కుమార్, ఏసీవో బీ సంపత్ కుమార్, ధనపురి సాగర్ అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్